తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
02 మార్చి 2025
పేజీలు : 08



# కన్నీటిలో కన్నీళ్లయ్యాయి



- ప్రమాదవశాత్తు చనిపోయిన కాకి చుట్టూ చేరిన వందలాది కాకులు
- ఐక్యతకు నిదర్శనంగా నిరూపించిన పరిస్థితి

**వరంగల్ ఈస్ట్, మార్చి 01 (జనం సాక్షి) :** కావు కావు మంటూ కాకులన్నీ ఒకచోట చేరాయి.. కన్నీళు పెట్టుకున్నాయి ఏం చేయాలో తోచక అటు ఇటు ఎగురుతూ జరుగుతున్నాయి. ఈ హృదయ విదారకమైనటువంటి దృశ్యం వరంగల్ నగరంలోని ఖమ్మం ప్రధాన రహదారి గవిచర్ల క్రాస్ రోడ్డు వద్ద శనివారం ఉదయం కనిపించింది. ప్రమాదవశాత్తు ఒక కాకి చనిపోయి రోడ్డు మీద పడిపోయింది. ఇది గమనించిన మరికొన్ని కాకులు అక్కడికి చేరుకున్నాయి. కావు కావు మంటూ మిగతా కాకుండా పిలుకున్నాయి.. చనిపోయిన కాకి చుట్టూ తిరుగుతూ పక్కనే ఉన్న చెట్టు మీద కొన్ని, కరెంటు తీగల మీద మరికొన్ని కాకులు ఉండడం కనిపించింది. తమ తోటి కాకి చనిపోవడంతో తీవ్ర ఆందోళనలో ఉండడం జరిగింది. ఇంతలో మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు వచ్చి కాకిని తీసుకెళ్లి చెత్త తీసుకెళ్లే వాహనంలో వేస్తుండగా కాకులు మరింత అరవడం కనిపించింది.. కాలజ్ఞానిగా పిలువబడే కాకులలో ఎంత ఐక్యతతో ఉందో దీన్ని బట్టి మనకు అర్థం అవుతుంది. కాకుల లాంటి పక్షులలో ఉన్న ఐక్యత, ప్రేమ గుణం మనుషులలో కూడా ఎల్లప్పుడు ఉంటే ఎంత బాగుంటుందో అనిపించిందిఈ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరికి.



# ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 1(జనంసాక్షి) :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య లతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, సంబంధిత అధికారులతో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. ఈ నెల 5 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5 వేల 625 మంది, 1 వేయి 15 మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థుల పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థినులను తనిఖీ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రంలోని మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, తనిఖీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలు తరలించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, ప్రశ్నా పత్రాలు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో సమయానుసారంగా బస్సులు నడిపించాలని తెలిపారు. పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు మిగతా 2లో..

# వరంగల్ ఎన్ఐటిలో ఉత్సాహంగా స్ప్రింగ్ స్ప్రి

**వరంగల్ బ్యూరో, మార్చి 01(జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని ఎన్ఐటి లో స్ప్రింగ్ స్ప్రి - 2025 ఉత్సాహంగా కొనసాగుతుంది. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా విద్యార్థులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు. రెండవ రోజు శనివారం ఎన్ఐటి ప్రాంగణంలో వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించారు. ఈ క్రమంలో హ్యాండ్ ప్రింటింగ్ ద్వారా వారి వారి మెమోరీస్ ను గుర్తుంచుకునేలా హ్యాండ్ ప్రింట్ వేశారు. అలాగే ఇండియన్ కల్చరల్ లో భాగంగా పాటరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో మట్టితో ఉండలను ఎలా తయారు చేస్తారు విద్యార్థులు తెలుసుకున్నారు. అలాగే సంబంధిత ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా తానాబానా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చూడకుండా వస్తువుల రుచులను తెలుసుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా థింక్ డ్రాప్ రివిల్ అనే కార్యక్రమం ద్వారా కూడా చూడకుండా ఏదైనా వస్తువును ముట్టుకొని అదేంటో చెప్పాలి కార్యక్రమం తో పాటు ఫన్నీ గేమ్స్, పజిల్స్ మొదలైన కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. సాయంత్రం ప్రముఖ గాయని గీతామాధురిచే కార్యక్రమాన్ని ఉత్సాహంగా వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సుబుద్ధి డీన్ శ్రీనివాసచార్యులు తోపాటు విద్యార్థి ఆర్గనైజర్స్ ధీరజ్ నిఖిల్ కాశి అఖిల్ మనోహర్ కౌశిక్ మొదలైన వారు పాల్గొన్నారు.





# ఏ బస్సు చూసినా కిక్కిరిసిన జనం!





# రంజాన్ మాసంలో ప్రార్థన మందిరాల దగ్గర ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

● **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి, మార్చి 1 (జనం సాక్షి): మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి శుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. లైన్ మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవ పూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఉండాలని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా రంజాన్ పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తెలియజేసిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ బస్సు చూసినా కిక్కిరిసిన జనం!

**కాటారం, మార్చి 1 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మహా ముత్తారం మహాదేవపూర్ మండల పరిధిలోని బస్సులో ప్రయాణించే ప్రజలు గోదావరిఖని నుండి ఈ ప్రాంతానికి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మంథని నుండి భూపాలపల్లికి వెళ్లే బస్సులు యందు నానా రద్దీతో ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతూ ఆవేదన చెందుతున్నారు. ఏ బస్సు చూసిన ఏమున్నది కిక్కిరిసిన జనం తప్ప అన్న చందంగా తయారైంది. మంథని బస్టాండ్ లో బస్సు రాగానే పరుగులెడుతూ చూస్తూ ఉండిపోవడం తప్ప ఎక్కడానికి ఎలాంటి మార్గం లేకుండా కిక్కిరిసి ఉంటుంది ప్రతి బస్సు అదే విధంగా ఉండడం వలన ప్రయాణికులు ఏం చేయాలో తోచక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు మహిళలకు ఫ్రీ బస్సు పుణ్యమా అని మహిళలు ప్రయాణిస్తున్నారు. దీనికి తగ్గట్టు బస్సుల సంఖ్య పెంచకపోవడం వలన ఇబ్బందులు ఎదురవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం మంచిదే కానీ దాని తగ్గట్లు సౌకర్యాలు కల్పించాలి. అప్పుడే ప్రభుత్వం అనుకున్న పథకం సరిగా దరిచేరుతుంది. ప్రజలు తృప్తిగా అనుభవిస్తారు మంథని నుండి భూపాలపల్లికి బస్సులు తక్కువ నడుస్తున్నాయని ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలు కడు పేదరికంలో ఉండవలన ప్రైవేటు వాహనాలు కొనుగోలు చేసుకోలేక ప్రభుత్వంపైనే ఆధారపడి బస్సు ప్రయాణాన్ని ఆశ్రయిస్తున్నారు. ఇక్కడి ప్రజలు వైద్య రీత్యా గోదావరిఖనికి వరంగల్ కు వెళ్తా ఉంటారు. కళాశాలకు పాఠశాలకు వెళ్లాలన్న బస్సులను ఆశ్రయిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపి అదనపు బస్సులను సమకూర్చాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

తావు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ముఖ్య పర్యవేక్షకులు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## మాదిగ అమరులకు నివాళులు



**మహాదేవపూర్, మార్చి 01 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ భవనంవద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్వర్యంలో శనివారం రోజున అమరులైన మాదిగలకు ఘనంగా నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేస్తు అమరుల చిత్రాపటానీకి పూలమాలవేసి నివాళ్ళుఆర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పియస్ అద్యక్షులు, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య, సీనియర్ నాయకుడు తూటి చర్ల దుర్గయ్య. సీనియర్ నాయకులు వేమునురి జక్కయ్య, లింగాల సమ్మయ్య, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, సీనియర్ నాయకులు మోతే సాంబయ్య, చేకూర్తి శంకరయ్య, కొలుగూరి రాజయ్య చకినారపు తారాచంద్ లింగాల సాగర్, లింగాల సుశాంత్, లింగాల కోటి, బెల్లంపల్లి జాషువా, కొలుగూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో మహా అన్నదాన పూజ



**పాలకుర్తి, మార్చి 01 (జనంసాక్షి)** పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వరుడికీ 21 కేజీల పెరుగన్నం తో మహా అన్నపూజ ఘనంగా నిర్వహించారు. వేదపండితులు, రాష్ట్ర అర్చక జేఏసీ చైర్మెన్ డివిఆర్ శర్మ, దేవగిరి సంతోష్ శర్మ, శ్యామ్ శర్మ శాస్త్రోత్తంగా సోమేశ్వరుడికి పెరుగు అన్నం ను నైవేద్యంగా సమర్పించి, మంగళహారతిని ఇచ్చారు. దీంతో సోమన్న గుట్టపై మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాయి.

# సీఎంకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**పర్వతగిరి మార్చి 01: (జనం సాక్షి) :** వరంగల్ ప్రజల చిరకాల కోరిక మామునూర్ ఎయిర్‌పోర్టు మంజూరు కావడం పట్ల సీఎంకు, ఎమ్మెల్యేకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దన్న రేవంత్ రెడ్డి కృషి మరవలేనిదని శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఎంతో పట్టుదలతో, మామునూరు ఎయిర్పోర్ట్ రావడంతో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆనందం ఉత్సవాలతో ఉన్నారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఎయిర్పోర్ట్ మంజూరు కావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కి పర్వతగిరి మండల తరపున కృతజ్ఞతలు తెలుపుతూఉన్నాం. ఎయిర్పోర్టు వర్ధన్నపేట నియోజవర్గంలో ఉండటం ఎంతో ఆనందంగా ఉందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, మాజీ ఎంపిటిసి మహమ్మద్ అలీ,ఎస్సీ సెల్ నాయకులు కనకరాజు, బొట్ల వెంకన్న, చనమాల నరసయ్య, పోకల శంకర్, కొమ్ము రమేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 01 , ( జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండలో గుర్రపు లక్ష్మి మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి శనివా రం గ్రామానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. అనంతరం మృతురాలికుటుంబ సభ్యు లకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రపు దశరథం, గుర్రపు బుచ్చయ్య , గుర్రపు చోక్క య్య, గుర్రపు పెద్దపురం, ఎడమ రమేష్ అక్కెన పల్లి వెంకటయ్య, ఎండి మోసిన్ అలీ, పాలకుర్తి నాగరాజు, పాల్గొన్నారు.

# ప్రతి దివ్యాంగుడికి యూడి ఐడి నెంబర్ జనరేట్ చేయాలి

● **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..**




**ములుగు ప్రతినిధి, మార్చి 01(జనంసాక్షి) :** ప్రతి దివ్యాంగుడికి యూడి ఐడి నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర సెర్ప్ సిఈ ఓడి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజేబిలిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తొ కలసి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూడి ఐడి కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, సీసీ లకు ఎంపీడీఓలకు, ఏడిఎం, సంబంధిత అధికారులకు యూడి ఐడి దరఖాస్తుల నమోదుపై అవగాహన, శిక్షణ అందించాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి, గ్రామీణ అభివృద్ధి అధికారి సంయుక్తంగా పనిచేస్తూ ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజేబిలిటీ ఐడి కార్డులు జారీ చేయడం జరుగు తుందని, ఇవి ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని తెలుపుతూ, వీటిపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. సదరం సర్టిఫికెట్ నుంచి యుడి ఐడి కార్డ్ జనరేట్ చేసిన తర్వాత యుడి ఐడి కార్డు చేరని దివ్యాంగులు ఎవరైనా ఉంటే సదరు వివరాలు సేకరించి రిపోర్ట్ చేయాలని అన్నారు. యుడి ఐడి కార్డ్ పై వైద్యులకు కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో యూడి ఐడీ డిజెబిలిటి నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు, త్రాగు నీరు వంటి వసతులు కల్పించాలని అన్నారు. నూతనంగా యూడి ఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడి ఐడి జనరేట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాలు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు

● **భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, ఈడీఎం శ్రీకాంత్**



**భూపాలపల్లి, మార్చి 1 (జనం సాక్షి):** శనివారం భూపాలపల్లి మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం . మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వహకులను ఆదేశించారు.

## వేమునూరి యాకాంతం అంత్యక్రియలు

● **పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

**పర్వతగిరి, మార్చ్ 1 (జనంసాక్షి) :** సోమారం గ్రామంలో వేమూనూరి యాకంతం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్దివ దేహాన్ని నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, వారి వెంట ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్,యువజన నాయకుడు కొమ్ము రమేష్,మైనార్టీ సెల్ నాయకులు ఎస్ కే అక్బర్ పాషా, మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, కాంగ్రెస్ నాయకులు రాపాక నాగయ్య,వేమూనూరి సదానందం, ఎస్కే సర్దార్ పాషా వడ్లకొండ ఎల్లగౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



# మాజీ మంత్రి హరీష్ రావుకు వినతిపత్రం



**అదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :** మాలలకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బి ఆర్ యస్ నాయకులు మాజి మంత్రి తన్నీరు హరీష్ రావు ను ఆయన నివాసంలో కలిసి యస్‌సి వర్గీకరణ అంశం పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మంత్రితో మాట్లాడుతూ ఈ అసంబద్దమైన యస్ సి వర్గీకరణ వల్ల మాలలకు జరిగిన అన్యాయాన్ని అసెంబ్లీలో పార్టీ పక్షాన ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 నుండి 2024 రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడిన పథకాలు విద్యా, ఉద్యోగం స్వయం ఉపాధి, దళిత బంధు, దళిత బస్తి, రాజకీయ అన్ని రంగాలలో మాలలకు మాల ఉప కులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణను పునః సమీక్షించి 2024 జనాభా లెక్కల ప్రకారం మాలలకు న్యాయం జరిగే విధంగా ఎంపారికల్ డాట సేకరించి రాజ్యాంగబద్ధంగా వర్గీకరణ చేయాలని మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో యస్.సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ కొప్పుల రమేష్ నాయకులు, రాష్ట్ర కన్వీనర్ బేర దేవన్న, రాష్ట్ర కో కన్వీనర్ సింగరి అశోక్, రాష్ట్ర కో కన్వీనర్ పాశం రాఘవేంద్ర, రాష్ట్ర కో కన్వీనర్ మేదరి స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మలపతి సుభాష్, రాష్ట్ర కో కన్వీనర్ గులే సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జికి ఘన స్వాగతం



**అదిలాబాద్ ప్రతినిది (జనంసాక్షి) :** హైకోర్టు జడ్జి జస్టిస్ రేణుకా యారా అదిలాబాద్ జిల్లాకు వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆమెకు ఘన స్వాగతం పలికారు. శనివారం స్థానిక పెన్ గంగా గెస్ట్ హౌస్ లో ఆమెకు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర రావు, జిల్లా ఎస్పి గౌస్ ఆలం.

## విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంపై అవగాహన



**చెన్నారావుపేట, మార్చి 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు శనివారం స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, విశ్రాంత పశు వైద్యాధికారి ఈగ సత్యనారా యణలు హాజరై మాట్లాడారు. జీవితంలో మంచి నైపుణ్యాలను నేర్చుకొని విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని సూచించారు. అలాగే పెద్దలందరిని గౌరవించాలని క్రమశిక్షణను అలవర్చుకొని చదువుల్లో ముందంజలో ఉండాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సా ధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ఉపాధ్యాయుల కిషోర్ కు మార్, రవి, రజిని, అనుపమ, శ్రీనివాస్ రెడ్డి, తన్వీర్ కౌసర్, మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి

◆ బుర్ర దేవేందర్ గౌడ్



**నడికూడ, మార్చి 1 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం రోజున నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం నడికూడ మండలంలోని పులిగిల్ల, రాయపర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షులు బళ్ళ రమేష్ , మారెం దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆంఎస్ ప్రభుత్వం బీసీలను, దళితులను మోసం చేసిందని విమర్శించారు. నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కుల గణన ను పకడ్బందీగా నిర్వహించిందన్నారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం పెరుగుతుందని వివరించారు. గత 30 ఏళ్లుగా పరిష్కారం కానీ ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దళిత కుటుంబాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలుగులు నింపారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త గ్రామాల్లోని ప్రతి ఇంటికి చేరవేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు చాడ తిరుపతిరెడ్డి, పర్నెం మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, పాడి కల్పన దేవి, పెద్దబోయిన రవీందర్, ఈర్ల చిన్ని, భాస్కరరావు, గోల్కొండ సదానందం, భోగం కమల, బొల్లె బిక్షపతి, కోడపాక కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రాన్ని నాబార్డు అధికారుల సందర్శన




**వరంగల్ ఈస్ట్, మార్చి 01(జనంసాక్షి) :** పి.వి.నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గల కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరును నాబార్డ్ సంస్థ అధికారులు సందర్శించారు. నాబార్డ్ జనరల్ మేనేజర్ రమేష్ బాబు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలోని రైతులకు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో ఉపయోగపడే వ్యాపారాలను గురించి చర్చించారు. డా. సిహెచ్ సౌమ్య,సేద్యవిభాగ శాస్త్రవేత్త కె.వి.కె కార్యక్రమములను తెలియజేస్తూ కస్టమ్ హైరింగ్ సెంటర్ ద్వారా వ్యవసాయ యంత్రాలు పరికరాలను అద్దెకు ఇవ్వొచ్చని చెప్పారు. డా. గణేష్ ,మత్స్య శాస్త్రవేత్త బయో ఫ్లాగ్ చేపల పెంపకాన్ని వివరించారు తరువాత యూనిట్ సందర్శించి యూనిట్ ను స్థాపించడానికి ఖర్చు, మేత , నిర్వహణ ఖర్చు ఆదాయ వివరాలను తెలుసుకోవడం జరిగింది. డా. సాయి కిరణ్ ,పశు వైద్య శాస్త్రవేత్త పెరటి కోళ్ల వ్యాపారాన్ని గురించి చెప్పారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞానకేంద్రం, మామునూరు వారి సాంకేతిక సహకారంతో సింగారం గ్రామంలో ఏర్పాటు చేయబడిన బయోఫ్లాక్ యూనిట్ని సందర్శించి రైతు యొక్క అనుభవాలు,నిర్వహణ పద్ధతుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు జనరల్ మేనేజర్ నాబార్డ్, హరిహరన్ మేనేజర్, కామేశ్వరరావు అసిస్టెంట్ మేనేజర్, ఆర్యన్ కన్సల్టెంట్, చంద్రశేఖర్,అసిస్టెంట్ జనరల్ మేనేజర్, నాబార్డ్ వరంగల్ పాల్గొన్నారు.

## ఏఎన్ఎం సురేఖ మృతి బాధాకరం

◆ బడే నాగజ్యోతి మాజీ జెడ్పి చైర్ పర్సన్



**గోవిందరావుపేట,(జనంసాక్షి) :** మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏఎన్ఎం సురేఖ మృతి చాలా బాధాకరమనీ మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో నాగజ్యోతి బిఆర్ ఎస నాయకులతో కలిసి సురేఖ ఇంటికి చేరుకొని సురేఖ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సురేఖ మృతి తీరని లోటు అని, సురేఖ కుటుంబానికి ఎప్పుడూ బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నాగ జ్యోతి వెంట మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళలో ముగిసిన శివరాత్రి మహోత్సవాలు

◆ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన పరిరక్షణ కమిటీ



**గణపురం ,మార్చి 01 (జనంసాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఈనెల 26న ప్రారంభమైన శివరాత్రి మహోత్సవాలు 28 శుక్రవారంతో ముగిసినట్లు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజులపాటు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని శివరాత్రి మహోత్సవాల నిర్వహణకు ఆలయ ధర్మకర్తలు, పోషకులు, నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు, జర్నలిస్టు సోదరులకు, పోలీస్, విద్యుత్, వైద్య శాఖ గణపురం గ్రామపంచాయతీ సిబ్బంది, తదితర అధికారులకు ఆలయానికి తరలివచ్చిన భక్తులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. గత 18 సంవత్సరాలుగా ఆలయ నిర్వహణలో చేదోడు వాదోడుగా ఉంటున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే

◆ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కన సడవలి

**మహా ముత్తారం, మార్చి 01(జనంసాక్షి) :** మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు లాగా నేటి కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని మహాముత్రం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కన సడవలి,యూత్ అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్ పిలుపునిచ్చారు. శనివారం రేపు అనగా 02-03-2025 ఆదివారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ అజాత శత్రువు స్వర్గీయ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి జయంతి సందర్భంగా రేపు ఉదయం 10:30 గంటలకి మహా ముత్తారం మండల కేంద్రంలో శ్రీపాద రావు గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మనవి చేశారు.

## వేసవి కాలానికి నీటి కొరత లేకుండా చూసుకుంటాం

◆ మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్



**భూపాలపల్లి, మార్చి 1 (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల సుభాష్ కాలనీ17వ వార్డులో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ పర్యటిస్తూ వేసవికాలంలో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడానికి ఇంటింటికి తిరుగుతూ నీటి సరఫరా గురించి వారిని అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్కరు నీటి వృధా చేయకూడదని కోరారు . మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మానసకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మనిషికి 135 లీటర్ల వరకు నీరు మాత్రమే సరఫరా జరుగుతుందని అన్నారు . ఎవరైనా మోటార్లు గాని పంపుకు బిగిస్తే మోటర్ జప్తు చేసి వారి పైన కేసులు నమోదు చేస్తాం అని హెచ్చరించారు.

## ఎస్సీ వర్గీకరణకు కొరకు అమరులైన వారికి ఘన నివాళి



**భూపాలపల్లి, మార్చి 1 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ కూడలి నందు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కొరకు అమరులైన సోదరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 59 ఉపకులాలు ఏబిసిడి వర్గీకరణకై 30 ఏళ్ల పోరాటంలో చాలామంది అమరులయ్యారు వారందరినీ గుర్తు చేసుకుంటూ మీ వారి పోరాటం వృధా కాదని కార్యరూపం దాల్చడానికి ఇంకా ఆలస్యం ఎందుకు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, రేణిగుంట్ల రవి మాదిగ, రాజేందర్ మాదిగ, సురేష్ మాదిగ, జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంటల బీమా పథకం అమలు చేయండి : పరికెల కిషన్ రావు

**నడికూడ, మార్చి 1 (జనంసాక్షి):** రాష్ట్ర సర్కారు పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు కోరారు. శుక్రవారం రోజున ఆర్డిఓ కు వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాలలో వరి పంట సాగులో ఉన్నదని, యాసంగి వరి పంటకు దోమ పోటు, అగ్గి తెగులు, వడగండ్ల వానలతో కోలుకోలేని విధంగా గతంలో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని గుర్తు చేశారు. మామిడి పంట కూడా చాల సందర్భాలలో పంట కోసే ముందు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉన్నదని వెల్లడించారు.పంటల భీమా పథకం అమలులో ఉంటే, ప్రభుత్వ దయాదాక్షిన్యాలపైన ఆధారపడాల్సిన అవసరం రైతుకు ఉండదని, హక్కుగా పూర్తి స్థాయిలో నష్ట పరిహారం పొందే వీలుంటుందని చెప్పారు. బీమా పథకం అమల్లో లేకుంటే ప్రభుత్వం ఇచ్చే అతి తక్కువ పరిహారంతో సరి పెట్టుకొని అప్పుల పాలై పెద్ద ఎత్తున రైతులు నష్టపోతారని తెలిపారు.ఇప్పటికే పంటలు ఎండుతున్నాయని, రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.రాష్ట్రములో రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు కాక, రైతు భరోసా కొరకు రైతులు దిగులుతోఉన్నారని స్పష్టం చేశారు.ఇలాంటి పరిస్థితిలో ప్రకృతి వికటించి పెద్ద ఎత్తున నష్టం జరిగినచో రైతు తట్టుకోలేడని ఆవేదనతో తెలిపారు. ప్రస్తుతానికి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అమలు చేసే అవకాశం లేనందున భవిష్యత్తు లో పంట నష్టం పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉన్న వరి, మిరప మొక్కజొన్న, మామిడి పంటల రైతులకు అండగా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని పంటల భీమా పథకం అమలు పరిచే కంపెనీలతో చర్చలు జరిపి, వారిని ఒప్పించి అతి తక్కువ ప్రీమియంతో ఇప్పటినుంచి పంటలు చేతికి వచ్చే వరకు పంటల భీమా పథకం అమలు చెయాలని విజ్ఞప్తి చేశారు. రైతును పూర్తి స్థాయిలో ఆదుకొనే చర్యలు వెంటనె చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు సు రావు బాపూరావు, లోనే సతీష్, కోడెం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## త్యాగాల సాక్షిగా వర్గీకరణ సాధిస్తాం : ఎంఎస్పి ఎమ్మార్పీఎస్

**పర్వతగిరి, మార్చి 01 (జనంసాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఈరోజు అనగా మార్చి ఒకటో తారీఖున మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ ఈరోజు మనము ఏబిసిడి వర్గీకరణ అనే మన పిల్లల జీవితాలను 100 తరాల వరకు బాగుపరిచే వర్గీకరణను మనం చూస్తున్నాం కానీ ఈ వర్గీకరణ కొరకు వారి జీవితాలను ఫణంగా పెట్టి అమరులైనారు కాబట్టి వీరిని ప్రతి సంవత్సరము మార్చి ఒకటో తారీఖున మన మాదిగ పల్లెలో ఎవరున్నా లేకపోయినా ప్రతి ఒక్కరూ మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవాలని మన మాదిగ జాతి భావితరాల కోసం వారి ప్రాణాలను ఫణంగా పెట్టడం జరిగింది అందుకే ఈ యొక్క ఏబిసిడి వర్గీకరణ ను అమరవీరులకు అంకితం చేయడం జరిగిందని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబన్న మాదిగ అంబేద్కర్ యువజన సంఘం టౌన్ ప్రెసిడెంట్ జిల్లా శ్రీనివాస్ మాదిగ బొట్ల జితేందర్ మాదిగ చిన్న పెల్లి దేవేందర్ మాదిగ, బోట్ల కనకరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదిగ ఐక్య సంఘం మండల అధ్యక్షులు భాస్కర్, వీరపాక వెంకన్న మాదిగ చిర్ర సుమన్ మాదిగ బోట్ల పెద్ద)వెంకటేశ్వర్లు మాదిగ, గద్దల పరమేష్, పసుల హరిప్రసాద్ మాదిగ, మైనార్టీ మండల నాయకులు పాషా చిన్న పెల్లి శివ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని గుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

- తన్మయత్నంలో మునిగిన భక్తులు
- అగ్ని గుడంలో జారి పడి ఇద్దరి భక్తులకు గాయాలు

**పాలకుర్తి, మార్చి 01(జనంసాక్షి) :**శ్రీ సోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానంలో ఐదు రోజుల పాటు జరిగిన స్వామి వారల బ్రహ్మోత్సవాలు శనివారం ప్రాతఃకాలం సమయంలో జరిగిన అగ్ని గుండాల కార్యక్రమంతో ముగిశాయి. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈవో మోహన్ బాబు నేతృత్వంలో ఆలయం ఆవరణలోని మెట్ల మార్గం వద్ద అగ్ని గుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని గుండాలను ఏర్పాటు చేసి పద్మశాలి (కులస్తులు) వాహనకారులు స్వామి వారల ఉత్సవ మూర్తులను ఉంచిన పల్లకితో అగ్ని గుండాల నుంచి నడిచారు. ఆ తర్వాత వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన భక్తులు తడి బట్టలతోనే అగ్ని గుండం నుంచి హరహర మహదేవ శంభో శంకరా, ఓం నమో శివాయా.. అంటూ ప్రవేశం చేశారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు వివిధ శాఖల అధికారులు కూడా అగ్ని గుండాల నుంచి నడిచి మొక్కులు చెల్లించుకున్నారు, అగ్ని గుండాలతో శ్రీ సోమేశ్వరలక్ష్మీ నరింహస్వామి బ్రహ్మోత్స వాలు ముగిసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు, పవన్ కుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్‌లు బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగాణంలో హెూమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది రాములు, ఓంప్రకాష్, ఆలయ పూజారులు డీ.వీ.ఆర్ శర్మ, అనిల్ శర్మ, మత్తగజం నాగరాజు, దేవగిరి సంతోష్, శ్యామ్ పాల్గొన్నారు.



## శ్రీపతిపల్లి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన కడియం

- కడియం చిత్రపటానికి జలాభిషేకం చేసిన ప్రజలు

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 01 , (జనంసాక్షి) :** ప్రజా నాయకుడు, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి, అధికారులతో మాట్లాడి బోర్ వేయించి, శ్రీపతిపల్లి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన కడియం చిత్రపటానికి జలాభిషేకం చేసి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపతిపల్లి గ్రామం లో గత కొన్ని రోజులుగా త్రాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులుపడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సంబంధిత అధికారులతోమాట్లాడి బోర్ వేయించి శనివారం త్రాగు నీటి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. గ్రామ ప్రజలు అందరూ కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్యే చిత్రపటానికి అదే బోర్ నీళ్ళతో జలాభిషేకం చేసి కృత జ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో రంగు రమేష్, మోతే మహేష్, పాలబోయిన నరేష్, తుపాకుల సాంబరాజు, భాషబోయిన బాపురాజు గుర్రపు రాజు, పిట్టల రాజుకుమార్, మోతే ఉపేంద ర్,మోతే చంద్రయ్య,రొడ్డసిద్దయ్య,ముక్క వెంకటయ్య, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం

- మీ త్యాగాలు వృధా కావు చరిత్ర ఎన్నటికీ చెరిగిపోదు

**మల్హర్, మార్చి 01(జనంసాక్షి) :**ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పిస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాట్లాడతూ మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు.మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తాం.భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ మల్హర్ రావు మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, సీనియర్ నాయకులు బూడిద సతీష్ మాదిగ, నారమల్ల పోచయ్య మాదిగ,ఇందారపు మహేందర్ మాదిగ, జంగం పోచయ్య మాదిగ, ఇందారపు మహేష్ మాదిగ, ఇందారపు కుమార్ మాదిగ, ఇందారపు శ్యామ్ మాదిగ, ఇందరపు శ్రీనివాస్ మాదిగ, కేసారపు అరుణ్ మాదిగ,మోతే దీక్షిత్ మాదిగ,ఇందారపు హేమంత్ మాదిగ,చరణ్ మాదిగ,ఇందారపు సందీప్ మాదిగ పాల్గొన్నారు.




## విద్యతోపాటు మానసిక శారీరక ఉల్లాసం అవసరం

**భూపాలపల్లి, మార్చి 1 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా వరంగల్‌లోని భద్రకాళి దేవాలయం, కాకతీయ జూ పార్క్ సందర్శించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసిక శారీరక ఉల్లాసానికి విజ్ఞాన విహార యాత్రలు ఎంతో ఉపకరిస్తాయని ,విజ్ఞానాన్ని పెంపొందించడం కాకుండా సంతోషంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. దానిలో భాగంగానే ఈ విజ్ఞాన విహార యాత్రకు విద్యార్థులను తీసుకువెళ్లాము .ఈ విజ్ఞాన విహారయాత్రలో భాగంగా యూకేజీ నుండి 4వ తరగతి విద్యార్థుల వరకు తీసుకువెళ్లామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థిని, విద్యార్థులు వెళ్లారు.



## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

**నెరడిగొండ మార్చి1(జనంసాక్షి):**రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ వేసవిలో గ్రామ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగాఅన్ని చర్యలు తీసుకుంటామని మండల ఎంపిఓ లక్ష్మన్ అన్నారు.శనివారం రోజున మండలంలోని మాదాపూర్ గ్రామంలో మండల ఎంపిఓ సందర్శించారు.మిషన్ భగీరథ ట్యాంక్ పైపులను పరిశీలించారు. గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఆయన వెంట వాగ్దరి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ మాజీ ఉప సర్పంచ్ మోహన్ కారొబారి వెంకటి ఉన్నారు.



## ఘనంగా చాణక్య హైస్కూల్ వార్షికోత్సవం




**నిర్మల్ బ్యూరో, మార్చ్ 01,(జనంసాక్షి) :**జిల్లా కేంద్రంలోని చాణక్య పాఠశాల వార్షికోత్సవం శనివారం విద్యార్థులు ఆట పాటలతో అట్టహాసంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ రకాల నృత్యాలు, దేశభక్తి గీతాలు, పౌరాణిక వేషాలు వేసి చూపరులను ఆనందింపజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా విద్యా శాకాధికారి రామారావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి కొలువు దీరిన నిర్మల్ జిల్లాలో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాక్షించారు.మండల వైద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశించిన లక్ష్యాన్నీ చేరుకునేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యాధికారి రామారావు ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సైన్స్ అధికారి వినోద్ కుమార్, బానుమూర్తి, డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, ప్రమోద్ రావ్,ప్రభాకర్, శంకర్, ప్రిన్సిపాల్ హరీశ్ కుమార్, చాంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చదివే గౌరవాన్ని తెస్తుంది

- వాణి హై స్కూల్ ప్రిన్సిపల్ భాస్కరుని సుమలత
- చదువుకుంటేనే విలువ అని అర్థమైంది విద్యార్థులు



**బచ్చన్నపేట, మార్చి 1 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రం లోని వాణి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంత కఠినంగా ఉంటుందో అర్థమైందని. అదేవిధంగా సమాజంలో చదువుకుంటే ఎంత గౌరవం ఉంటుందో చదివే నేర్పిస్తుందని విద్యార్థిని విద్యార్థులు అన్నారు.స్వయం పరిపాలనా దినోత్సవంలో పాఠశాల ప్రిన్సిపాల్‌గా చిలుముల యశస్విని, డిఈఓగా రమ్య, ఎం ఈ ఓగా గంగం వర్షిత, డిప్యూటీ డిఈఓగా పురాణం ఊహిత పాల్గొనగా. ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన వారిలో హై స్కూల్ విభాగములో ఓంకార్. సాయి వర్ధన్ భాషా ఐచ్ఛికంలో ప్రథమ బహుమతి పొందగా. ద్వితీయ బహుమతి సహెరా.హర్షవర్ధన్ గెలుపొందారు, ప్రైమరీ విభాగములో సి హెచ్ హర్షిత్. కే మనస్విని ప్రథమ, యన్.మాధురి ఆర్. శ్రీవల్లి గెలుపొందారు, ప్రి ప్రైమరీ విభాగంలో డి. అక్షిత ప్రథమ బహుమతి ద్వితీయ పి. అర్జున్ ప్రసాద్ గెలుపొందారు. వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చిన్నప్పటినుండే పిల్లలు చదువును అలవర్చుకోవాలని చదివే వారికి గౌరవం తెస్తుందని అన్నారు.స్వయం పరిపాలనలో విద్యార్థులు పాల్గొనడము ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాధాన్యత అర్థమవుతుందని అంతేకాకుండా పిల్లలలో జవాబుదారీతనం, క్రమశిక్షణ,స్వతంత్రత అనే విలువలు పెంపొందుతాయి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, భవాని, వాణి, పద్మ, స్వాతి, శ్రీనివాస్, కావ్యా, మౌనిక, తదితరులు పాల్గొన్నారు న్యాయనిర్ణేతలుగా హైమావతి, కపిల్ దేవ్, బాబు వ్యవహరించారు

# అన్నదాత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల



**చిట్యాల/మొగుళ్ళపల్లి మార్చి1(జనంసాక్షి) :** అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన అన్నదాత అరికాంతపు రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజు మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక అన్నదాత రాజు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఆయన కుటుంబాన్ని పాలకులు ఆదుకున్న పాపాన పోకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఓట్లు వేసి గెలిపిస్తే హామీల పేరుతో పబ్బం గడుపుతూ ప్రజలకు శఠగోపం పెడుతున్నారని విమర్శించారు. పంట పొలాలకు సాగునీరు అందక మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక ఎంతో మంది రైతులు పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేమనే బెంగతో పురుగుల మందు తాగుతూ వ్యవసాయ భూముల వద్దనే ఉరివేసుకొని ఆత్మహత్యలకు పాల్పడుతూ, పిట్టల్లా రాలుతున్న ఆ కుటుంబాలను ఆదుకోవడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఫైర్ అయ్యారు. అన్నదాతల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని, గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఇటీవల చనిపోయిన బండారి భీమయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు గుడిమల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి ఎర్రబాటి మహేందర్, ఉపాధ్యక్షులు రంపీస రాజేందర్,నాయకులు రవికుమార్ ,బిక్షపతి, జగ్గారావు, మోడె రాజు, వనం రాజయ్య, అరికాంతపు అన్నారెడ్డి, దేవుని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ లక్ష్యం



**చెన్నారావుపేట, మార్చి1(జనంసాక్షి):** రైతుల సంక్షేమమేలోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని సంస్థ కోఆర్డినేటర్స్ కిరణ్ రెడ్డి, ఎన్.వీరబాబులు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ సూచనల మేరకు లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు నల్లకుంట (బతుకమ్మ చెరువు) కట్టకు ఇరువైపుల ఉన్న ముళ్లపదలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలామ్స్ పౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా లోడి సంస్థ కోఆర్డినేటర్స్ కిరణ్ రెడ్డి, ఎన్.వీరబాబులు హాజరై మాట్లాడుతూ రైతుల సంక్షేమానికై మా సంస్థను ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా మా సంస్థ ద్వారా పంట కాలువలను, చెరువు కట్టలను శుభ్రం చేయడం జరుగుతుందఅన్నారు. అదేవిధంగా రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని, దాని ద్వారా ప్రజలకు పౌష్టికాహారం లభిస్తుందని, పర్యావరణాన్ని రక్షించవచ్చని, రైతులకు వారు సూచించారు. రైతుల అభివృద్ధి కోసం మా సంస్థ ఎల్లవేళల కృషి చేస్తుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోడి సంస్థ మండల కోఆర్డినేటర్ జనగాం రమేష్, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి. భాష మియా, గ్రామ పెద్దలు వట్టె తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉడుగుల వెంకటేశ్వర్లు, మంద యాకన్న, ఆకుల రాజన్న, కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి పెల్లి ప్రభాకర్, గుల్లపల్లి స్వామి, కుక్కల సతీష్, రాజన్న, గుల్లపల్లి వెంకన్న, కసర బోయిన కట్టయ్య, రాజకుమార్, తోటకూరి కోటి, ఎండి. యాకూబ్, రహీం, ఆకుల ముత్యాలు, బుంబత్తుల రాజు, కుక్కల రాజు, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల మార్చి 1(జనంసాక్షి) :**ఇటీవల మండల కేంద్రానికి చెందిన బోయిని సదానందం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కాగా శనివారం బాధిత కుటుంబాన్ని తోటి మిత్రులు పరామర్శించి తమ సంతాపం తెలిపారు.అనంతరం రూ 17300 ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ రాజు, కట్కూరి నరేందర్, కొంక అశోక్, మేడిపల్లి శ్రీనివాస్, జెట్టి కుమారస్వామి, పాండ్రాల వీరస్వామి. చిలుముల రాజేందర్, పిట్టల రాజేందర్, బోల్ల రాజేందర్, గుండ సురేష్, ల్యాండె శివాజీ, పోతుగంటి సంతోష్, బోయిని సతీష్, బోళ్ళ రవికుమార్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**శాయంపేట, మార్చి1(జనంసాక్షి):** మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన భూతాల వీరన్న ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు. ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 5, వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ గ్రామంలో ఆరే సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. వివిధ కారణాలతో మరణించిన కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి ముందుకు వస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుండెకారి రాజేందర్, గుజ్జుల రవీందర్, మారు జోడి నిరంజన్, తుమ్మరపల్లి గోపాల్ రావు, భాస్కర్, భూతాల రాజు, లడే శ్రీనివాస్, కుడుతాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత చికిత్సశిబిరం



**శాయంపేట, మార్చి1 (జనంసాక్షి) :**జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సూరంపేట గ్రామంలో శనివారం ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరాన్ని నిర్వహించినట్లు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ తెలిపారు. సునీల్ మాట్లాడుతూ వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వల్ల మేలు జాతి ఆడ దూడలు వృద్ధి చెందుతాయని అన్నారు. శనివారం జరిగిన వైద్య శిబిరంలో 32 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రులు గోపు సతీష్, మధుకర్, రైతులు పాల్గొన్నారు.

# బీరప్ప కామరతి కళ్యాణానికి ఆహ్వానం

- 30వేల రూపాయలు విరాళం ఇచ్చిన జంగిటి విద్యనాథ్



**బచ్చన్నపేట, మార్చి1 (జనంసాక్షి):**జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం ,తమ్మడపల్లి గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవానికి గ్రామ గొల్ల కురుమ సంఘం సామాజిక సేవకర్త, కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యనాథును ఆహ్వాన పత్రం అందించగా కళ్యాణానికి విరాళం అడిగిన వెంటనే 30 వేల రూపాయలు విరాళం ఇచ్చారని తమ్మడపల్లి గొల్ల కురుమ సంఘం నాయకులు తెలిపారు . ఈ సందర్భంగా కురుమ సంగం పెద్దలు మాట్లాడుతూ ఆ బీరప్ప ఆశీస్సులు విద్యానాథ్‌కు ఎల్లప్పుడూ ఉంటాయని, బీరప్ప కళ్యాణానికి వచ్చి ఆశీర్వాదం పొందవలసిందిగా కోరారు. కార్యక్రమాల్లో తాజా మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, కోడవటూర్ మాజీ డైరెక్టర్ స్థానిక రాజు ,పెద్ద కురుమ మేకల మల్లేశం, గొరిగే బాలరాజు, మేకల మహేష్ పాల్గొనడం జరిగినది.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగిపోవాలి

- డాక్టర్ మౌనిక



**చిట్యాల, మార్చి1(జనంసాక్షి) :** ప్రతి వి ద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగిపోవాలని మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ మౌనిక పాల్గొన్నారు .అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే ప్రయత్నం చేయా లన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలంటే ప్రతి విద్యార్థి ఇప్పటినుండి క్రమశిక్షణతో, సమయపాలనతో ప్రణాళికా బద్దంగా చదవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకొని పరీక్షల సమయంలో మానసిక ఆందోళన చెందకుండా ధైర్యంగా ముం దుకు సాగాలన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సంజీవరెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్, నగర కార్యదర్శి బుర్ర అభిజ్ఞ గౌడ్ ,ఏఎన్ఎం మానస తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటివరకు జరిగిన ఉద్యమాల్లో అగ్రకులాల ప్రయోజనాలే

◆ బిసి ఇంటలెక్చువల్ ఫోరం భూపాల్ పల్లి జిల్లా కోఆర్డినేటర్ పెండ్యాల సంపత్

**గణపురం, మార్చి 01 (జనంసాక్షి):** ఇప్పట వరకు కుల వ్యవస్థలో వివిధ కులాల మధ్య జరిగిన పోరాటాలు ఘర్షణలు అగ్రకుల పార్టీలైన కాంగ్రెస్ బిజెపి కమ్యూనిస్టు పార్టీలు జరిపిన ఉద్యమాలు నిర్వహించిన పోరాటాలు అని బీసీ జిల్లా కోఆర్డినేటర్ పెండ్యాల సంపత్ శనివారం గణపురం మండల కేంద్రంలో అన్నారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల రక్షణ కొరకే జరిగాయి. అగ్రకులాల మధ్య సంపద పంపిణీ కొరకు, భూముల పంపిణీ కొరకు, వారికున్న పదవుల రక్షణ కొరకు, రాజకీయ ఆధిపత్యం కొరకు, అగ్రకులాల రాజకీయ దళారుల బ్రోకర్ల మధ్యన జరిగిన ఉద్యమాలు ఘర్షణలే తప్ప, ఎస్సీ ఎస్టీ బీసీ ప్రయోజనాల కొరకు జరిగినవి కావు. అలాగే ఇప్పటివరకు జరిగిన ఉద్యమాలకు పోరాటాలకు నాయకత్వం వహించింది అగ్రకులాల వాళ్లే. అందుకే బీసీల త్యాగాలు, అగ్రకులాల భోగాలుగా మారాయి. ఉదాహరణకు కేసీఆర్ ఉద్యమాన్ని చూస్తూనే తెలుస్తుంది. బీసీ ఎస్సీ ఎస్టీ కులాలు తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ ఉద్యమంలో ఎన్నో ఘర్షణలో పాల్గొని ఎన్నో త్యాగాలు చేశారు. ఆంధ్ర వాళ్ళతో యుద్ధాలు చేశారు.కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ప్రతిసారి అగ్రకులాలకు ఓట్లు వేశారు. ఈ త్యాగాలు ఉద్యమాలు బీసీల మౌలిక సమస్యల పరిష్కారానికి జరుపడ్డవి కావు. నిజానికి కులాధిపత్యాలను కలిగి ఉండటానికి జరుపబడ్డ పోరాటాలే. ఇప్పటివరకు జరిగిన బిసి పోరాటాలన్నీ ఆధిపత్య కులాలను అధికారంలోకి తీసుకురావడానికి మాత్రమే ఉపయోగపడ్డాయి. చివరికి బీసీలను అగ్రకుల పార్టీలకు బానిసలుగా ఆధారపడేటట్లు దిగజార్చారు. వాళ్ళు ఇచ్చే తాయిలాలకు ఆశపడి ఎదురుచూచేటట్లు దిగజార్చారు. ప్రతి సాంఘిక ఆర్థిక రాజకీయ విషయాలకు సంబంధించి బ్రతిమిలాడించుకున్నారు. కాళ్ళు మొక్కించుకున్నారు. ఈసడించుకున్నారు. ఇష్టం వచ్చినట్టు తిట్టారు కొట్టారు చంపారు. వాళ్ళిచ్చే కూలినే తీసుకోవాలి. వాళ్ళు ఎన్ని గంటలు పని చేయమంటే అన్ని గంటలు పని చేయాలి. వాళ్ళు ఎవరికి ఓటు వేయమంటే వారికి వేయాలి. ఈ విధంగా అగ్రకుల రాజకీయ పార్టీ విధానంలో పెత్తందారి విధానమే కొనసాగింది. వాళ్ల దయతో ఒకటో రెండో ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే పోటీ చేశారు. లేకపోతే ఎదురుచూస్తూ కూర్చున్నారు. దయతలిచ్చి మంత్రి పదవి ఇస్తే ఎంతో సంతోషంతో తీసుకున్నారు. ఇవ్వకపోతే ఎదురుచూస్తూ కూర్చున్నారు. ఈ విధంగా బానిసలైన ఎమ్మెల్యేలు అగ్రకులాల దగ్గర నిరీక్షణ చేశారు. లేదా అడుక్కున్నారు. ఇప్పటివరకు బీసీలు తమకు కచ్చితంగా రావలసిన వాటాను ఎప్పుడూ అడగలేదు. ఇప్పటివరకు బీసీలు అగ్రకుల పార్టీలైన టిఆంఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలపై ఆధారపడేటట్లుగానే దిగజార్చబడ్డారు. స్వతంత్రంగా తమ సమస్యలపై ఉద్యమాలను నిర్మించుకొని



రాజ్యాధికారం కోసం పోరాటం చేసింది లేదు. ఇప్పటివరకు జరిగిన రాజకీయాలు పెట్టుబడిదారుల చుట్టూ, గుడిల చుట్టూ మాత్రమే భూ భ్రమణం లాగా తిరుగుతున్నాయి. అంతేగాని బీసీలకు పట్టు దొరకడం లేదు. ఇప్పటివరకు అగ్రకులాలు చేసిన ఉద్యమాల్లో బీసీలు పాల్గొనకపోతే ఆ ఉద్యమాల్లో వారు విజయం సాధించలేకపోయారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అగ్రకులాలు పోరాటం చేసే వాళ్ళు కాదు. అయితే స్వాతంత్రం సిద్ధించిన తర్వాత భూమి పరిశ్రమలు వాళ్ల చేతిలోకి వెళ్లిపోయాయి. ముఖ్యమంత్రి ప్రధానమంత్రి లాంటి పదవులన్ని వాళ్లకె లభించాయి. ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు జంగిలి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు గండు రమేష్ పాల్గున్నారు.

# నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే రేవూరి లక్ష్యం

◆ కొయ్యడ శ్రీనివాస్

**పరకాల, మార్చి1 (జనంసాక్షి):** పరకాల ను విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి లక్ష్యం అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పరకాల మున్సిపల్ పరిధిలోని 4, 5వ వార్డ్‌లో కార్యకర్తల,ప్రజలతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులగా పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామ కృష్ణ పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల అమలు తీరును,బీసీ కులగణన,ఏస్సీ వర్గీకరణ అమలు తీరును,ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకుపోయే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గ పట్టణాన్ని విద్య వైద్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. పట్టణంలోని సిసి రోడ్లు డ్రైనేజీలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల వద్దలకే పాలన అనే విధంగా వార్డులలో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పరిష్కారం చూపెడతామన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంకు కృషి చేస్తామని, పరకాల ఎమ్మెల్యే రేవూరి



ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పటణాన్ని అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామన్నారు. జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్,పంచగిరి జయమ్మ,నల్లెల్ల అనిల్, పసుల రమేష్, మాజీ ఎంపీపీ రామ్మూర్తి,చందుపట్ల రాఘవ రెడ్డి,డాక్టర్ మడికొండ శ్రీను, పావుశెట్టి వెంకన్న,దుబాసి వెంకటస్వామి,బుర్ర రాజమౌళి, గోనాథ్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొరండ్ల వేణు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, దామ రజిని రుద్రమ, ఎండియాకు పాషా, శ్రీరాములు, లక్ష్మణ్ ,మమత, భద్రయ్య, బొచ్చు జెమిని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎండి యాకుబ్,శంకర్, నర్సయ్య, ఎండి రజియా సుల్తానా, శ్రీను,ప్రశాంత్ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

◆ కమలాపురం, తిమ్మంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే వేడుకలు

**మంగపేట, మార్చి01 (జనంసాక్షి) :**మండలంలోని కమలాపురం, తిమ్మంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, పెనక సత్యనారాయణల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు ముఖ్యమంత్రిగా అంతటి పవన్, మెంబర్ అఫ్ పార్లమెంట్ (ఎంపీ)గా జె. ప్రశాంతి, ఎమ్మెల్యేగా మల్లికార్జున్, కలెక్టర్‌గా రామ్ చరణ్, అడిషనల్ కలెక్టర్ గా అక్షిత, ఆర్జెడి లుగా చందన, శివ డీఈఓ గా టి.చందు, డిప్యూటీ డిఈఓగా నిమ్మల రాకేష్, ఎంఈఓ గా వజినిపల్లి అక్షయ, తాహసిల్దార్ గా అన్విత, ప్రధానోపాధ్యాయులుగా మోహన్ రాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గా రేణు అక్షయలు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుతూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# నరసింహుడి నామస్మరణతో మార్మోగిన మల్లూరు క్షేత్రం



**మంగపేట, మార్చి 01(జనంసాక్షి) :**రెండవ యాదగిరి గుట్టగా సుప్రసిద్ధి చెందిన స్వయంభువు నరసింహుడి క్షేత్రమునకు శనివారం భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తి ఆలయ ప్రాంగణమంతా నరసింహుడి నామస్మరణతో మార్మోగింది. స్వామివారి ఆలయానికి భక్తులు వరంగల్, ఖమ్మం, హైద్రాబాద్,విజయవాడ వంటి వివిధ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది. ముందుగా భక్తులు చింతామణి జలపాతం వద్ద పుణ్యా స్నానాలు ఆచరించి భక్తులు స్వామివారిని అలాగే ఆదిలక్ష్మి , చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు స్వామివారి ఆలయ చరిత్ర విశిష్టతను తెలిపి స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మ , కారంపూడి పవనా కుమారాచార్యులు, ఏడునూతల ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్ ,పుల్లయ్య లు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే తపాలా సేవలు



**రేగొండ, మార్చి 1 (జనంసాక్షి):** ప్రజల వద్దకు పోస్ట్ ఆఫిస్ సేవల కార్యక్రమంలో భాగంగా పరకాల ఏఎస్పీ అనంత్ రామ్ నాయక్ శనివారం గోరి కొత్తపల్లి మండలం రాజక్కపల్లి, చెన్నాపూర్, చిన్న కోడే పాక గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసరా పెన్షన్, ఉపాధి హామీ నగదును లబ్ధిదారులకు అందించారు. నిస్సాహాయక పెన్షన్ దారులు కొండేటి సూరమ్మ కు ఇంటి వద్దకే వెళ్లి ఫించన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫిస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్ట్ ఆఫిస్ ఇన్స్యూరెన్స్ సేవలలో భాగంగా కేవలం రూ .755/- లకే రూ. 15లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని అని అన్నారు. తపాలా శాఖ మినీ ATM సేవలను ప్రజలు సద్వియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది సంతోష్,కృష్ణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప గుడిని సందర్శించిన కేరళ బృందం



**ములుగు/వెంకటాపూర్,మార్చి01 (జనంసాక్షి):**నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలు నిర్వ హించడం జరుగుతుంది.దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం నుండి 27మంది యువతి,యువకులు వరంగల్ కు రావడం జరిగింది.ఇరవై ఏడవ తారీకు నుండి మార్చి మూడో తారీకు వరకు ఐదు రోజులపాటు జరగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరెండెంట్ బానోతు దేవిలాల్ పర్యవేక్షణలో శనివారం రోజున సందర్శించి కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించిపోయారు.అనంతరం లక్నవరం సరస్సు,వేలాడే బ్రిడ్జి,ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇన్చార్జి భాను, ఆర్గనైజర్లు వెల్దండ సురేష్, గాలి బిక్షపతి లు మరియు కేరళ బృందం పాల్గొన్నారు.

# మాదిగఅమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఘన నివాళి



**పరకాల, మార్చి 1(జనంసాక్షి):**పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో శనివారం రోజున ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో అమరులైన ఉద్యమ వీరులకు మండల అధ్యక్షుడు సిలువేరు ప్రవీణ్ మాదిగఆధ్వర్యంలో, ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ అమరవీరులకునివాళి అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన వెంటనే ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఈ ఘనత అంకితం చేస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి ఒకటిన మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్మరణ సభను జరపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు ఎండి రబ్బాని, బుస్స మొగిలి, మంద రవి, వెల్దండ రాజు, వక్కేలి కుమార్, కోకిల రమేష్ మాదిగ, అల్లూరి బాబు, నర్సింగం, రాంబాబు, వెల్దండ కిషన్ ,బుస్స భద్రయ్య, బొచ్చు శేఖర్, నాగరాజు, వర్షం సదానందం, కోకిల సదానందం, బొచ్చు నాగరాజు, బబ్లు, బొమ్మ కంటి మల్లేష్ మాదిగలు పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**నర్సంపేట, మార్చ1 (జనంసాక్షి) :** నర్సంపేట పట్టణంలోని సెల్ఫ్ గవర్నింగ్ డే శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి వివిధ సబ్జెక్టులలో బోధించడం జరిగింది. విద్యార్థులు ఎంతో చురుకుగా తమ పాత్రను ఎంతో ఉత్సాహంతో నిర్వహించడం ఆనందించదగిన విషయం. అనంతరం వివిధ వృత్తులను పోషించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం కి గీతాంజలి డిజి స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు , గీతాంజలి డిజి స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి ప్రవీణ్ కుమార్ . మరియు ముఖ్యఅతిథిగా నర్సంపేటలో ప్రముఖ డాక్టర్ జేయుడు . పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ తరగతి గదిలో ఏ విధంగా పాఠాలను బోధించాలి, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని ,ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని అలాంటి వృత్తిని ఒక రోజు పోషించడం ఎంతో ఆనందంగా ఉంది అని చెప్పడం జరిగింది. ఉపాధ్యాయులైన విద్యార్థులను అభినందిస్తూ డాక్టర్ ఐఎంఏ నర్సంపేట అధ్యక్షులు జేయుడు క్రమశిక్షణతో కూడిన విద్య మనకు ఉన్నత స్థానం అందిస్తుందని, మంచి లక్షణాలను అలవరుచుకొని ఉన్నతమైన స్థానాలను చేరుకోవాలని వారిని దివించడం జరిగింది. అలాగే గీతాంజలి డీజే స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు సార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అందులోని కష్టసుఖాలను అర్థం చేసుకొని ఉపాధ్యాయ వృత్తిని గౌరవిస్తూ మంచి విలువలతో, క్రమశిక్షణతో కూడిన విద్యను అలవరుచుకోవాలని విద్యార్థులను దీవించారు. మరియు గీతాంజలి డీజీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ సార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిని ఎంతో చక్కగా నిర్వహించారని అలాంటి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని ఒక్కరోజు పోషించడం కంటే మంచి జ్ఞానంతో భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి భావి భారత పౌరులను తయారు చేయాలని విద్యార్థులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గీతాంజలి డీజీ స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# నేడే శ్రీపాదరావు జయంతి

- **అధికారికంగా జరపాలని ప్రభుత్వ ఉత్తర్వులు**

**మల్హర్,మార్చి 01(జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 2న స్టేట్ ఫంక్షన్‌గా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నేడు మార్చి 2న శ్రీపాదరావు జయంతి సందర్భంగా మండలంలోని కొయ్యూరు ప్రదాన సెంటర్లలో ఉన్న శ్రీపాద విగ్రహం వద్ద శ్రీపాద జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య, తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జయంతి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీపాద అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అలాగే నేడు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో సాయంత్రం 5.00 గంటలకు జరిగే శ్రీపాద జయంతి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు.



# వివక్ష సమాజానికి చేటు

**రామకృష్ణాపూర్, మార్చి 01(జనంసాక్షి) :** వివక్ష మనిషిని బ్రతికున్న శవంగా మారుస్తుందని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజలింగు మోతే అన్నారు. శనివారం సున్నా వివక్ష దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనాదిగా రకరకాల వివక్షలు కొనసాగుతున్నాయన్నారు. మనుషులందరూ జన్మతః సమానమే అయినప్పటికీ కుల, మత,ప్రాంత, లింగ భేదాలతో సరైన గుర్తింపు లేకుండా వివక్షకు గురవుతున్నారని, అట్టడుగు కులాలు, ఎల్‌జిబిటి కమ్యూనిటీ, స్త్రీలతో సహా అట్టడుగు వర్గాలు తమ జీవితంలోని వివిధ అంశాలలో వివక్షతను, పక్షపాతాన్ని ఎదుర్కొంటూనే ఉన్నారని అన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడినా వందల యేళ్లా నుంచి దళితులు,బహుజనులు అంటరాని మంటల్లో కాలుతూ, ఊరి పొలిమేంలోనే జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. దళితులు, గిరిజనుల పట్ల వారి ఆచార వ్యవహారాలు,కట్టు,బొట్టు తిండి,చదువు,ఉద్యోగాల్లో వివక్ష అనేక రూపాల్లో వ్యక్తం అవుతూనే ఉందన్నారు. అలాగే ఈ రోజుకి ఆడపిల్ల అంటే నష్టం అనే భావన కొనసాగుతున్నదని, గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలిస్తే గర్భవిచ్ఛిన్నం చేయిస్తున్న సంఘటనలు నేటికీ మనం చూస్తూనే ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా ఆడపిల్లలు విద్య, వైద్యం, ఆహారం, ఆస్తి వంటి విషయాలలో తీవ్రమైన వివక్షకు గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించినా, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను సమానంగా అందించడం ద్వారా వివక్ష లేని సమాజాన్ని నిర్మించవచ్చునని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యులు నిమ్మల శంకర్, కల్లూరి క్రాంతి, కుక్కముడి శ్రీకాంత్, షేక్ అలీ తది తరులు పాల్గొన్నారు.



# చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్తు

- **నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**




**చెన్నారావుపేట, మార్చి 1 (జనంసాక్షి):** చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో సెయింట్ థెరిస్సా పాఠశాలలో 17వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అంతేకాక క్రమశిక్షణను అలవర్చుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, ప్రిన్సిపాల్ ఆరోగ్య శౌరీలు, కరస్పాండెంట్ అన్నమేరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో అపశృతి





**పాలకుర్తి, మార్చి 01 (జనంసాక్షి):** శ్రీ సోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో శనివారం జరిగిన అగ్నిగుండాల ముగింపు తంతు కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఇద్దరు మహిళా భక్తులకు గాయాలయ్యాయి. పాలకుర్తికి చెందిన చిలుకమారి స్వరూప, గుగ్గిల్ల మంజుల, లకు గాయాలయ్యాయి. అగ్నిగుండం నుంచి నడిచి వెళుతుండగా అదుపుతప్పి నిప్పుల్లో ఇద్దరు భక్తులు పడిపోయారు. దీంతో చిలుక మారి స్వరూపకు తీవ్ర గాయాలు కాగా, గుగ్గిళ్ళ మంజులకు స్వల్ప గాయాలయ్యాయి, వెంటనే వారిని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

- **వెంకటాపూర్(రామప్ప) మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్**



**ములుగు/వెంకటాపూర్,మార్చి01(జనంసాక్షి):** బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ పార్టీ నాయకత్వాన్ని శనివారం ఒక ప్రకటన లో కోరారు. అశోక్ బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అని అన్నారు. అశోక్ సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగాడని తెలిపారు. అశోక్ ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ములుగు జిల్లాలో అశోక్ కార్యకర్తలకు అండగా ఉన్నాడని, ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకురాలు, రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికీ అండగా ఉండటంతో పాటు వారికి నిత్యవసర వస్తువులు అందిస్తు కంటికి రెప్పల కాపుడుకున్న గొప్ప వ్యక్తి అశోక్ అని పేర్కొన్నారు. బీసీ కోటాలో అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని ఆయన కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం కోడిగుడ్ల పంపిణీ



**రేగొండ, మార్చి 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో మూడు నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతం, కోడగుడ్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో శనివారం వీహెచ్ఎన్‌డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఆర్‌జెడి ఝాన్సీ హాజరై పిల్లలకు బాలామృతం, గుడ్లను పంపించేశారు. అనంతరం పిల్లల ఎత్తులు, బరువులను చూశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంధ్య, పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి, ఏఎన్ఎం యాదలక్ష్మి, వివో అధ్యక్షురాలు సుమలత, ఆశా వర్కర్ స్వప్న, అంగన్వాడి ఆయా ఇందిరా, గర్భిణీలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## ఆసర్ ఖానా భవన నిర్మాణం కోసం విరాళం అందజేసిన రంగు హరీష్



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 01, (జనంసాక్షి) :** చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ ంలో పీరీల పండగ కోసం నిర్మించే ఆసర్ ఖానా భవన నిర్మాణం కోసం స్టేషన్ ఘన్పూర్ మాజీమార్కెట్ కమిటి డైరెక్టర్, బిఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జ్ రంగు హరీష్ గౌడ్ శనివారం రోజున 5 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ పీరీల పండగ కోసం నిర్మించే ఆసర్ ఖానా భవన నిర్మాణం కోసం తన వంతు సహ కారం అందిం చానని, మరింత దాతలు ముందుకు వచ్చి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎండి హిమామ్, దిండిగాలా రాజయ్య, భాష బోయినా రాజు, గుర్రపు రాజు, దిండి గాలా కిషన్, రొయ్యల రాజు, భర్మ చంద్రలింగం తదితరులు పాల్గొన్నారు.

# వాయిదా పడ్డ పద్మశాలి గ్రామ మండల కమిటీ ఎన్నిక



**శాయంపేట, మార్చి 1(జనంసాక్షి):** పద్మశాలి కుల గ్రామ, మండల కమిటీలను అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు హనుమకొండ పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య తెలిపారు. వాయిదా పడిన గ్రామ, మండల కమిటీలను ఈ నెల 9వ తారీఖున వేయనున్నట్లు తెలియజేశారు. గ్రామ, మండల కమిటీ ఎన్నికలకు పద్మశాలి యువకులు, నాయకులు 9వ తారీఖున జరిగే ఎన్నికకు గ్రామ, మండల పద్మశాలీలు తొమ్మిదవ తారీకు ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ కమిటీ మెంబర్ భాసని చంద్రప్రకాష్, జిల్లా పద్మశాలి సంఘ జనరల్ సెక్రెటరీ పాశి కంటి రాజేంద్రప్రసాద్, యువజన నాయకుడు బిల్లా యాదగిరి, నాయకులు కందగట్ల రవి,దిడ్డి రమేష్, సామల మధుసూదన్, వావిలాల వేణుమాధవ్, బాసని లక్ష్మీనారాయణ, సామల రవీందర్, వంగరి సాంబయ్య, బాసని రవి, మార్కండేయ, చిందం రవి, గుర్రం అశోక్, పద్మశాలి కుల యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**పాలకుర్తి, మార్చి 01(జనంసాక్షి) :**ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్సీ మామునూరుకు విమానాశ్రయం మంజూరుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఆయన బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమృత్ నగర్ పేరుతో వరంగల్‌కు వేల కోట్లు నిధులు కేటాయించారని గుర్తు చేశారు. ఇప్పుడు విమానశ్రయం ఏర్పాటుకు రూ.400 కోట్లు కెటాయించారని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి వరంగల్ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్, కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, కాసోజు సమ్మయ్య, రాణా ప్రతాప్, తండ వినయ్ ఉన్నారు.

# మాతృ మరణాల సమీక్ష జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన

◆ **జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు**




**ములుగు ప్రతినిధి, మార్చి 01(జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మాతృ మరణాల సమీక్ష జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, పటిష్టమైన కార్యాచరణ కృషి చేసే సేవా తత్వాన్ని పెంపొందించి మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించినట్లయితే, ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను సులభంగా సాధించవచ్చునని, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలు ఫార్మసిస్టకు తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో ప్రతి వారములో ఒకరోజు గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రమాద సూచికలను గుర్తించి, చికిత్స అందిస్తూ, పోషకార ప్రాముఖ్యతను తెలుపుతూ సాధారణ ప్రసవాల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలోనే డెలివరీ చేసుకునే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తే మాతృ మరణాలను అరికట్టవచ్చునని తెలిపారు. ఎనిమియా ముక్తి భారత్ కార్యక్రమంలో ఆరు నెలల నుండి 59 నెలల మధ్య పిల్లలకు అయితే ఐరన్ పోలిక్ సిరప్స్ ,పింక్, బ్లూ, రెడ్ ఐరన్ మాత్రలను పిల్లలకు అందించి ఎనిమియా నుండి కాపాడాలని కలిగించాలని సిబ్బందికి తెలిపారు. అసంక్రమిక వ్యాధులు హైపర్ టెన్షన్ మధుమేహము మరియు క్యాన్సర్ లపై మార్చి మాసం చివరి వరకు ప్రత్యేక స్క్రీనింగ్ కంప్లీట్ చేయాలని, తక్కువ పనితీరు కనపరిచిన సిబ్బందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్షను నిర్వహించి పనితీరును మెరుగుపరుచుకోవాలని సిబ్బందికి తెలిపారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పనిచేస్తున్న సిబ్బంది, సమగ్రమైన సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకొని, దాని కనుగుణంగా టీబి నిర్ధారణ కేసులను గుర్తించి, వారికి చికిత్సను అందించి, క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని, నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై శాఖా పంమైన కఠిన చర్యలు ఉంటాయని డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు సిబ్బందికి తెలిపారు. వేసవికాలంలో వచ్చే వడదెబ్బకు తీసుకోవలసిన నివారణ చర్యలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ఉప కేంద్రాలలోని సిబ్బంది ముందస్తు కార్యాచరణ తయారు చేసుకుని, ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉదయం కాలంలోనే వ్యవసాయ పనులు ,ప్రయాణాలు చేయాలని దానికి అనుగుణంగా ఎక్కువ నీటిని తీసుకోవాలని, ఇంటి వద్ద నుండే మంచి నీటిని తీసుకొని పోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల, ఉప కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను నిల్వ ఉండేటట్లు సిబ్బంది చూసుకోవాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో బుధ శనివారాల వ్యాక్సిన్ వినియోగము నిల్వలను వివరాలను ఈవిన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఫార్మసిస్టులకు సూచించారు. వేసవి కాలమని నిర్లక్ష్యం చేయకుండా, మలేరియా డెంగ్యూ మొదలగు కీటక జనిత వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, దోమల నివారణ పట్ల, ఆరోగ్య కార్యకర్తల మరియు ఆశా కార్యకర్తలతో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, దుర్గారావు, డిపిహెచ్ఎన్ శకుంతల, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సాంబయ్య, ఎస్ఓ స్వరూప రాణి, ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్స్ సురేష్ బాబు, వెంకట్ రెడ్డి, అరుణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవైడర్స్ సబ్ యూనిట్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, ఫార్మసిస్ట్, ఆరోగ్య కార్యకర్తలు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# భాజపా నాయకులు నిరసన

**బోథ్, మార్చి 01(జనంసాక్షి) :**మండల కేంద్రంలోని ఇటీవల వేరెవరూ మతాలకు చెందిన యువతి యువకుడు ప్రేమ పేరుతో పెళ్లి చేసుకున్నారు. శనివారం భాజపా జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ ఆధ్వర్యంలో భాజపా నాయకులు, హిందూ సంఘాల నాయకులు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రేమపేరుతో యువతికి మాయమాటలు చెప్పి యువకుడు మోసం చేశాడని యువతని తల్లిదండ్రులకు అప్పగించాలని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు యువతని తల్లిదండ్రులకు అప్పగించారు.

# డియర్ సేల్స్ డిపోలో తనిఖీ



**కొత్తగూడ, మర్చి 1(జనంసాక్షి) :**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని డిఆర్ సేల్స్ డిపోలో కోనుగోలు చేసిన ఇప్ప పువ్వు, అడవి ఉత్పత్తుల అమ్మకాలపై అటవీశాఖ అధికారులు తనిఖీ చేశారు.జిసిసి సేల్స్ మెన్ చత్రు నాయక్ ను కొనుగోలు అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిలువల ప్రకారం పర్మిట్ ఇవ్వటం జరుగుతుందని అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ శివాజీ తెలిపారు.ఈ తనిఖీలో బీట్ ఆఫీసర్ అశోక్ పాల్గొన్నారు.

# విలేకరిని పరామర్శించిన యూనియన్ నాయకులు



**మహబూబాబాద్ బ్యూరో,మార్చి01(జనంసాక్షి):** నమస్తే తెలంగాణ జిల్లా ఫోటోగ్రాఫర్ రఘు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా ఆయన ఇంటికి వెళ్లి టియుడబ్ల్యూహెచ్143 నాయకులు పరామర్శించారు . ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ యూనియన్ కి సంబంధించిన జర్నలిస్టులు ఎవరైనా ఎలాంటి ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందచేయటానికి ముందు ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు మద్దినేని గుట్టయ్య, గాడి పెల్లి శేఖర్, బిక్షపతి, మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నల్లకుంట్ల కరుణాకర్, ఉపాధ్యక్షులు అమ్మటి వెంకన్న, రసూరి లక్ష్మయ్య, తప్పేట్ల రాజు,గుంటి శ్రీధర్, మొహమ్మద్ గౌస్, షేక్ యాకుబ్, సత్యానారాయణ, మోహన్, నవీన్. మనోహర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**శాయంపేట, మార్చి 1 (జనంసాక్షి):** మాదిగ అమరవీరులకు మరణం లేదని వారు సజీవంగా మాదిగల మనసులో జీవించే ఉంటారని ఎమ్మార్పీఎస్ మాదిగ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ ఒక ప్రకటనలలో తెలిపారు. శాయంపేట మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా మండల కమిటీ స్టీరింగ్ చైర్మన్ ముక్కెర మహేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాకత్వంలో అమరులైన జాతి త్యాగదనులను ఎన్నటికీ మరువలేమని అన్నారు. అమరవీరుల నెత్తుటి సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధించినట్లు తెలిపారు. అనునిత్యం మీ పోరాట ప్రతిమను స్మరించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మామిడి భాస్కర్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు రేణిగుంట్ల సదయ్య, గడ్డం బాబు, బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, కిరణ్ మాదిగ, పోతుగంటి సాంబరాజు, మోహన్, సాంబయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జీవన నైపుణ్యాలు

# పెంపొందించుకొని జయించాలి

◆ **పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమం**



**చెన్నారావుపేట, మార్చి 1(జనంసాక్షి):** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశానుసారం మండలంలోని ఆరు జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూరిభా, అమీనాబాద్ మోడల్ స్కూల్ పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాల బాలికలకు జీవన నైపుణ్యాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జల్లిలో ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఇన్చార్జ్ ఆఫీసర్ ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, కస్తూరిబాలో ప్రిన్సిపాల్ జ్యోతి, ఇన్చార్జ్ ఆఫీసర్ డిస్టిక్ వెటర్నరీ ఆఫీసర్ బాలకృష్ణ, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ జ్యోతి, ఇన్చార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీవాణి, కోనాపురంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఇన్చార్జ్ ఆఫీసర్ మోహన్ రావు, లింగాపురం ప్రధానోపాధ్యాయులు ఎండి. అబ్దుల్ సలీం, ఇన్చార్జ్ ఆఫీసర్ ఎంఈఓ సరళ, పాపయ్యపేటలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, స్పెషల్ ఆఫీసర్ కిష్టయ్య, ఉప్పరపల్లిలో ప్రధానోపాధ్యాయురాలు జయ, స్పెషలాఫీసర్ గోపాల్ రెడ్డి, సపోర్టింగ్ ఆఫీసర్లుగా సీనియర్ సిటిజన్ మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, సాంబయ్య, కుమారస్వామిలు పాల్గొన్నారు.

# విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు 'స్ఫూర్తి" కార్యక్రమం

◆ 106 ప్రభుత్వ పాఠశాలల్లో నేడు స్ఫూర్తి కార్యక్రమం





**వరంగల్ ప్రతినిధి: మార్చి, 01(జనంసాక్షి) :**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచన మేరకు విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు వినూత్నంగా 'స్ఫూర్తి" కార్యక్రమాన్ని జిల్లాలో శనివారం 106 పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచనల మేరకు 4వ విడత స్ఫూర్తి కార్యక్రమాలను శనివారం జిల్లాలోని 9 మండలాలైన చెన్నరావుపేట, దుగ్గొండి, గీసుకొండ, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, సంగెం , వర్ధన్నపేట మండలాలలోని 106 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 6 నుండి 12 తరగతుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షణలో, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి నిర్వహించినారు జిల్లాలోని ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి స్ఫూర్తి కార్యక్రమాలు నిర్వహించారు. దీనితో 4 విడతల్లో జిల్లాలో గల మొత్తం (180) ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం జరిగింది.యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ విద్యార్థుల అభివృద్ధికి జారీచేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రత్యేక శ్రద్ధ వహించి రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్వీయ అవగాహన సానుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తిడిని జయించే నైపుణ్యం విద్యార్థులలో కల్పిస్తూ జీవన నైపుణ్యాలపై. 106 పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించారు. వరంగల్ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీన జిల్లాలో శ్రీకారం చుట్టి, మొదటి విడతలో వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలకు, రెండవ విడతలో ఫిబ్రవరి 15వ తేదీన రాయపర్తి మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలకు, మూడవ విడతలో ఫిబ్రవరి 23వ తేదీన వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని 45 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలకు స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా, మండల స్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు, 106 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో నివాళులర్పించిన మంతెన చిరంజీవి మాదిగ

◆ అమర వీరుల త్యాగాలు మర్చిపోనివి



**కాటారం మార్చి1(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో మూడు దశాబ్దాల మాదిగల లో ఉండబడే 59 ఉపకులాల ఏబిసిడిల వర్గీకరణ ఉద్యమ పోరాటంలో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల ఏబిసిడిల వర్గీకరణ పట్ల చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యం కారణంగా గాంధీభవన్ ముట్టడి కార్యక్రమంలో ప్రాణ త్యాగాలు చేశారు .వర్గీకరణ ఈ ప్రభుత్వాలు జరగనియ్యవని మనస్సు బరువెక్కి మా ప్రాణాలు బలిపెడితే నన్న ప్రభుత్వాలు వర్గీకరణ చేస్తాయని భావించిన మరికొందరు సోదరులు పెట్రోలు పోసుకొని ఆత్మహత్యలు చేసుకోవడం జరిగినది . వారి ప్రాణ త్యాగాలే ఆగస్టు 1న వచ్చినటువంటి వర్గీకరణ తీర్పు అని మేము భావిస్తున్నామని చంద్రమౌళి మాదిగ అన్నారు.అంతే కాకుండా వారి ప్రాణత్యాగాలను వృధా పోనీయమని వర్గీకరణ కాకుండా మాదిగలకు మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని వారి ఆత్మల సాక్షిగా మాట ఇస్తున్నామని మంతెన చిరంజీవి మాదిగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీధర్, సీనియర్ నాయకులు కనుకుట్ల రవి, కాటారం మండల ఉపాధ్యక్షులు మంతెన శ్రావణ్ బొడ్డు సునీల్, కొలుగూరి దేవేందర్ మాదిగ మండల సీనియర్ నాయకులు , మాదిగ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

◆ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య



**మరిపెడ,(జనంసాక్షి) :** భవన నిర్మాణ కార్మికుడు గుడిసె శ్రీను (45) ఆయన తల్లి ఇద్దరు ఒకేరోజు అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం వీధిన పడ్డాదని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఎల్లంపేట గ్రామంలో గుడిసె శీను కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా గుండెపోటుతో గుడిసె శీను మృతి చెందడం భవన నిర్మాణ కార్మిక రంగానికి ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని ఉప్పలయ్య అన్నారు. వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుడిసె శ్రీనుభార్య ధనమ్మ, కొడుకు శ్రీకాంత్, కూతురు శృతి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆలేటి ఉప్పలయ్య, బూర్గుల ఉపేందర్, కోటపాటి గోపి, బూర్గుల వెంకన్న , తోపాటు మండల నాయకులు భూష్పాక ముత్తయ్య, సురబోయిన బిక్షం, కొామురే వీరయ్య, పఠాన్ రంజాన్ ,పరశురాములు, రాజు, తదితరులు ఉన్నారు.

# మాదిగల హక్కుల కోసం పోరాడి అమరులైన వీరులకు జోహార్లు



**గంగారం, మార్చి 1 (జనంసాక్షి) :** గంగారం మండల కేంద్రములో పద్మ శ్రీ అవార్డు గ్రహీత శ్రీ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు గత 30 సం. రాల నుండి మాదిగల హక్కుల కోసం రిజర్వేషన్ కోసం జరుగుతున్న పోరాటంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి అమరులైన మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం గంగారం మండల ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మాదిగ కోశాధికారి పెరకా కిరణ్ మాదిగ కార్యదర్శి పేరక రామస్వామి మాదిగ సహాయ కార్యదర్శి పేరక లాలయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి జన్ను యాకయ్య మాదిగ అధికార ప్రతినిది దార చిరంజీవి మాదిగ పాల్గొన్నారు.

# ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 01 , (జనంసాక్షి) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రోజు ను పురస్కరించుకొని శ్రీ స్వామివారి వార కల్యాణము వేదమంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు.వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో దేవాల య చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్,ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ ఈవో శ్రీమతి బి లక్ష్మీ ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా,మహేష్,రాజశేఖర్, అన్నప్రసాద దాతలు నరేంద్రుల జగ్గయ్య – అరుణ, పాలవరజ్జుల అరుణ్ కుమార్ సీతామహాలక్ష్మి,వివిధగ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన ఉప్పరపల్లి విద్యార్థి ద్రాక్షాయణి



**చెన్నారావుపేట, మర్చి 1(జనంసాక్షి):** నేషనల్ మీన్స్ కంమెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చిలపాక ద్రాక్షాయణి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు. నాలుగేళ్ల పాటు సంవత్సరానికి రూ. 12వేల చొప్పున 48 వేల స్కాలర్షిప్ విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతుందని తెలిపారు.ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిభా పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తుందని ఎనిమిదో తరగతి చదువుతున్న ద్రాక్షాయణి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి ద్రాక్షాయణిని ప్రధానోపాధ్యాయురాలు జయతో పాటు ఉపాధ్యాయులు శశిధర్, బాలాజీ రావు, ఏ ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్. మొగిలి, జి. సుందర్, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహిద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు అభినందించారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**చెన్నారావుపేట, మార్చి1(జనంసాక్షి):** విద్యార్థులకు సూరిపల్లి గ్రామానికి చెందిన పల్లెపోతుల లక్ష్మీ నరసయ్య తన తల్లిదండ్రులు మల్లయ్య-సీతమ్మల జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు శనివారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, కృష్ణమూర్తి, వెంకటరమణ, హరి, బిక్షపతి, శ్రీనివాస్, షాహెదా, మధుబాబు, రాములు, పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**పాలకుర్తి మార్చి 01 (జనంసాక్షి) :** ఏబిసిడి వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా గాంధీభవన్ ఘటనలో అమరులైన మాదిగ జాతి ముద్దు బిడ్డలకు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చేరుపెల్లి యాదగిరి స్వామి ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించి, అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల నాయకులు గాదపాక రామచందర్, జలగం నరేష్,ఎడవెల్లి కృష్ణ, మంద వెంకటయ్య,బొంకూరి ఉప్పలయ్య, గాదపాక భాస్కర్, గాదపాక ఎల్లయ్య, ఎడవల్లి ప్రశాంత్, ఎడవెల్లి భరత్ కుమార్, యాటల పవన్, తదితరులు ఉన్నారు.

# సైన్స్ విజ్ఞాన కేంద్రాల సందర్శనలో మోడల్ స్కూల్ విద్యార్థులు




**మల్హర్, మార్చి 01(జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు శనివారం హన్మకొండలోని నెహ్రూ జువాలజికల్ పార్క్, వరంగల్ లోని సైన్స్ ప్రదర్శనశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్ మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన కేంద్రాలను సందర్శించడం వల్ల విద్యార్థులకు సృజనాత్మకత భావం పెంపొందించడంలో దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి అధ్యాపక సిబ్బంది. పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.